క్లుప్తంగా

వేరుశనగ @ రూ.7468

జడ్చర్ల: బాదేపల్లి వ్యవసాయ మార్కెట్‌లో శనివారం వేరుశనగ క్వింటాలుకు గరిష్టంగా రూ.7468, కనిష్టంగా రూ.3500 పలికింది. అదేవిధంగా మొక్కజొన్న గరిష్టంగా రూ.1841, కనిష్టంగా రూ.1222, ఆముదాలు గరిష్టంగా రూ.5580, కనిష్టంగా రూ.5390, హంస రకం ధాన్యం గరిష్టంగా రూ.1889, కనిష్టంగా రూ.1210, ఆర్‌ఎన్‌ఆర్ రకం గరిష్టంగా రూ.2349, కనిష్టంగా రూ.1349, మినుములు రూ.6829, రాగులు రూ.1811, జొన్నలు రూ.1717, పత్తి గరిష్టంగా రూ.6862, కనిష్టంగా రూ.5279 ధర పలికాయి.

గండి పూడ్చివేత

జడ్చర్ల: బూరెడ్డిపల్లి శివారులో మురుగువాని కుంట కట్ట గండిని శనివారం నీటిపారుదల శాఖ అధికారులు పూడ్చి వేశారు. శుక్రవారం సమీప వెంచర్ నిర్వాహకులు గండి కొట్టడంతో దిగువన వరి పంటకు తీవ్ర నష్టం జరిగిన నేపథ్యంలో వారితోనే పూడ్చి వేయించినట్లు ఏఈ మహేశ్ తెలిపారు. గండి కొట్టిన వైనంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

మహబూబ్‌నగర్ రూరల్ : దివ్యాంగుల మూగ, బధిర ఉద్యోగ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా కె.శ్రీనివాసులు, అసోసియేటెడ్ ప్రెసిడెంట్‌గా మంజునాథస్వామి, ఉపాధ్యక్షురాలుగా డి.సుకన్య, ప్రధాన కార్యదర్శిగా ఎం.శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా సీహెచ్ వినయ్‌కుమార్, కోశాధికారిగా ఎం.వెంకటేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా మురళి, రమేష్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తదితరులు మాట్లాడారు. ఉదయ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు ఎ.రవికుమార్ పాల్గొన్నారు.

రేపు చెక్కుల పంపిణీ

బాలానగర్ : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సోమవారం ముఖ్య అతిథిగా పాల్గొని 86 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని తహసీల్దార్ శ్రీనివాస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రారంభమైన వేడుకలు

మహమ్మదాబాద్: హనుమాన్ జయంతి వేడుకల్లో భాగంగా మొదటి రోజు శనివారం గాధిర్యాల్ వీరహనుమాన్ ఆలయం వద్ద స్వామివారికి ప్రత్యేక అభిషేకం, యాగశాల ప్రవేశం, గణపతి,రుద్ర, శ్రీరామ, హనుమత్ హోమం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ మనోహర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, ఎంపీటీసీ కోట్ల రాములమ్మ, ఆలయకమిటీ అధ్యక్షుడు అంజనాచారీ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి అండగా ప్రభుత్వం


వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న మంత్రి శ్రీనివాస్ గౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ రూరల్ : బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి అండగా ఉంటుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం హైదరాబాద్‌లో మంత్రి రూరల్ మండల సోషల్ మీడియా టీం ఆధ్వర్యంలో పాలమూరు నియోజకవర్గ అభివృద్ధిని తెలిపే పాలమూరు ప్రగతి పథం వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. నాయకులు, కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలన్నారు. అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సోషల్ మీడియా కోఆర్డినేటర్ వై.ప్రదీప్‌కుమార్, ఎస్టీసెల్ అధ్యక్షుడు ప్రతాప్‌నాయక్, సంజు నాయక్, అభిషేక్, రాఘవేందర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఒండ్రు మట్టి తరలింపుపై వాగ్వాదం

అడ్డాకుల: మూసాపేటలో శుక్రవారం రాత్రి ఒండ్రు మట్టి టిప్పర్లను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్న ఘటనలో వాగ్వాదం చోటుచేసుకుంది. నిజాలాపూర్ సమీపంలోని ఓ చెరువు నుంచి టిప్పర్ల ద్వారా మూసాపేట మీదుగా కర్వెనకు ఒండ్రు మట్టిని నిత్యం తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో మూసాపేటలో సీసీరోడ్లు పాడవడంతో పాటు తాగునీటి పైప్‌లైన్‌లు పగిలి పోతున్నాయంటూ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శెట్టి శేఖర్ మరి కొందరు టిప్పర్లను అడ్డుకుని బస్టాండ్‌లో నిలిపి ఆందోళనకు దిగారు. కాగా కర్వెన కోసం మట్టిని తరలిస్తుంటే అడ్డుకుంటున్నారని బీఆర్‌ఎస్ నాయకులు, రోడ్లు, పైప్‌లైన్లు దెబ్బతింటున్నాయని కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదానికి దిగారు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ విజయ భాస్కర్ సిబ్బందితో అక్కడికి చేరుకుని ఇరువర్గాలను నచ్చజెప్పి టిప్పర్లను పంపించారు.

నైజాం పాలనలో ఎన్నో అరాచకాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రంలో శనివారం నైజాం విముక్త అమృత మహోత్సవ సమితి ఆధ్వర్యంలో శనివారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వంశీ తిలక్ ప్రధాన వక్తగా పాల్గొని ప్రసంగించారు. నైజాం పాలన గురించి యువతకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. అప్పంపల్లి లో రజాకార్ల సైన్యం విరుచుకుపడి గ్రామంలోని కొంతమందిని చెట్టుకు ఉరివేసి చంపిన ఘటన ఇప్పటికీ కళ్లముందు కనబడుతుందన్నారు. ఇలాంటి ఎన్నో అరాచకాలు నైజాం పాలనలో చోటు చేసుకున్నాయన్నారు. ఘటనల గురించి తెలపాలనే తెలంగాణ పోరాటంలో నిప్పులాంటి నిజాలు పుస్తకం విడుదల చేశామన్నారు. డాక్టర్ ఎస్.కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

విత్తనోత్పత్తి కేంద్రాల్లో తనిఖీ

భూత్పూర్ : మండల కేంద్రంలోని పత్తి విత్తనోత్పత్తి కేంద్రాలను శనివారం ఎస్పీ నర్సింహ అకస్మికంగా జిల్లా వ్యవసాయాధికారి వెంకటేష్, డీఎస్పీ మహేష్, సీఐ రజితారెడ్డితో కలిసి తనిఖీ చేశారు. నకిలీ విత్తనాలు లేని జిల్లాగా తీర్చిదిద్దుతామని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఏడీఏ యశ్వంత్ రావు, ఏవో మురళీ, ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి ఉన్నారు.



మంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని కేసు నమోదు

మహబూబ్‌నగర్ క్రైం: మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడిన ప్రసంగంలోని మాటలను మార్చి సోషల్ మీడియాలో తప్పుగా ప్రచారం చేసిన వ్యక్తులపై ఇచ్చిన ఫిర్యాదుతో రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఎస్‌ఐ వెంకటేశ్వర్లు కథనం ప్రకారం..ఈనెల 6న ఐటీ టవర్ ప్రారంభ వేడుకల్లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రసంగంలో కొన్ని మాటలను యూట్యూబ్ ఛానెల్స్ నిర్వాహకులు టాంపరింగ్ చేసి దళితుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మార్చారని, సోషల్ మీడియాలో ప్రచారం చేశారని కొప్పుల శ్రీనివాస్ ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి



అడ్డాకుల: సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమైందని, పేదలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం వివిధ గ్రామాలకు మంజూరైన రూ.2కోట్ల అభివృద్ధి నిధుల ప్రొసిడింగ్ పత్రాలను ఎమ్మెల్యే ఆల ఆయా గ్రామాల నాయకులకు అందజేశారు. జెడ్పీటీసీ సభ్యుడు జి.ఇంద్రయ్యసాగర్, ఎంపీపీ కళావతి, రైతు బంధు అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్, కోఆప్షన్ మదీనా జమీర్, సర్పంచులు పాల్గొన్నారు.
చిన్నచింతకుంట : ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పర్దిపురంలో రూ. 1.76 కోట్ల నిధులతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు శనివారం భూమిపూజ చేసి ప్రారంభించారు. పదోతరగతి చిన్నచింతకుంట విద్యార్థి లక్ష్మీనారాయణను సత్కరించి అభినందించారు. మద్దూర్‌లో కొన్నిరోజుల కిందట ప్రమాదవశాత్తు మరణించిన బీఆర్‌ఎస్ కార్యకర్త శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు ప్రమాద బీమా చెక్కును అందజేశారు. ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కోట రాము తదితరులు ఉన్నారు.

జీలుగు విత్తనాలు పంపిణీ

మిడ్జిల్: రైతులకు 65 శాతం సబ్సిడీతో జీలుగు విత్తనాలను శనివారం ఎంపీపీ సుదర్శన్, జెడ్పీటీసీ శశిరేఖ అందజేశారు. 30 కిలోల బ్యాగ్‌కు రైతులు రూ. 843 చెల్లించి పొందవచ్చని, సంబంధిత ధ్రువపత్రాలు వెంట తీసుకురావాలని ఏఓ సిద్ధార్థ సూచించారు. ఎంపీటీసీ గౌస్, సింగిల్‌విండో డైరెక్టర్ భీమయ్య, సీఈఓ బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరు పిల్లలతో కలిసి మహిళ అదృశ్యం

నవాబుపేట: ఇద్దరు పిల్లలతో కలిసి మహిళ అదృశ్యమైన ఘటనిది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రుద్రారం గ్రామానికి చెందిన విజయలక్ష్మి (23) ఈ నెల 11న తల్లి గారి ఇంటికి వెళ్తున్నానని తన ఇద్దరు పిల్లలతో కలిసి వెళ్లింది. తీరా అక్కడికి రాలేదని సమచారం రావడంతో ఆమె భర్త శేఖర్ ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకుండాపోయింది. దీంతో అతడు ఫిర్యాదు చేసినట్లు ఎస్‌ఐ పురుషోత్తం తెలిపారు. కాగా సదరు మహిళకు పోలేపల్లి సెజ్‌లో పనిచేస్తున్న సమయంలో అస్సాంకు చెందిన రుద్రాబోరాతో సాన్నిహిత్యం ఏర్పడిందని బాధితుడు తెలిపాడన్నారు. ఆమె కనిపించకుండా పోయిన రోజు నుంచి అక్కడ అతడు సైతం కనిపించకుండా పోయాడని, అతడిపై అనుమానం ఉన్నట్లు బాధితుడు పిర్యాదులో పేర్కొన్నట్లు వివరించారు.

మతిస్థిమిత లేని మహిళ..

బాలానగర్ : మతిస్థిమితం కోల్పోయిన ఓ మహిళ అదృశ్యమైన ఘటనిది. ఎస్‌ఐ జయ ప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బాలానగర్ మండల కేంద్రానికి చెందిన చాకలి మంజుల (37) కల్లుకు బానిసైన క్రమంలో కొంతకాలంగా మతిస్థిమితం కోల్పోయి ఇంట్లో చెప్పకుండానే అక్కడక్కడకు పోయి వచ్చేది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 10 బుధవారం మధ్యాహ్నం ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయి తిరిగిరాలేదు. ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె సోదరుడు చాకలి రాఘవేందర్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మంజులకు భర్తతో పాటు ఓ కుమార్తె ఉన్నట్లు సమాచారం

పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యత


వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

రాజాపూర్ : రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత గ్రామాల్లో, పట్టణాల్లో సంస్కృతి, సంప్రదాయాలు పెరిగాయని జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. రాయపల్లిలో శనివారం నిర్వహించిన బొడ్రాయి, కోటమైసమ్మ, పోతురాజుల విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా గ్రామాల్లో కలిసిమెలిసి పండుగలు చేయడం సంతోషకరమన్నారు. బొడ్రాయి, కోటమైసమ్మ, పోతురాజులకు పూజలు నిర్వహించారు. అభిషేకం నీటితో గ్రామ ఆడపడచులు తమ అన్నదమ్ముల ఇళ్ల గడపలు కడిగారు. అనంతరం బోనాల ఊరేగింపు వైభవంగా సాగింది. టీపీసీసీ సెక్రెటరీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గ్రామంలో బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ అభిమన్యురెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మల్లేష్‌గౌడ్, జగన్ నాయక్, సర్పంచ్ గంగాధర్‌గౌడ్ పాల్గొన్నారు.
మిడ్జిల్: వాడ్యాల్‌లో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ వేడుకల్లో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్, టీపీసీసీ కార్యదర్శి అనిరుధ్ రెడ్డి తదితరులు ఉన్నారు.

బాట కబ్జాపై ఫిర్యాదు

నవాబుపేట: ఊరి బాటను కబ్జా చేశారని చెన్నారెడ్డిపల్లి గ్రామస్తులు శనివారం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేశారు. చెన్నారెడ్డిపల్లి, యన్మన్‌గండ్ల చెందిన రైతులకు ఏళ్లుగా ఉన్న రోడ్డును గతంలో ఉపాధి పథకంతో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. తాజాగా ప్రైవేట్ వ్యక్తులు బాట సమీపంలో పౌల్ట్రీ ఫాం ఏర్పాటు చేసుకుని రోడ్డును కబ్జా చేసి గేటు బిగించారని గ్రామస్తులు వాపోయారు. అధికారులు పరిశీలించి రైతులకు, గ్రామస్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించినట్లు తెలిపారు.
జడ్చర్ల: ఎమ్మెల్యే డాక్టర్ సి.లక్ష్మారెడ్డి శనివారం ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం–2లో 65 శాతం సబ్సిడీపై అందజేస్తున్న జీలుగ, జనుము విత్తనాలను రైతులుకు పంపిణీ చేశారు. జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, మార్కెట్ యార్డు చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఏఓ గోపినాథ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు


బాణసంచా కాల్చుతున్న నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంపై శనివారం జిల్లా కేంద్రంలో పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. డీసీసీ అధ్యక్షుడు జి.మధుసూదన్‌రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శులు సంజీవ్ ముదిరాజ్, వినోద్‌కుమార్, ప్రదీప్‌గౌడ్, చంద్రకుమార్‌గౌడ్, సీజే బెనహర్, జహీర్ అఖ్తర్, వసంత, బెక్కరి మధుసూదన్‌రెడ్డి, అబ్దుల్ హక్ పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ శనివారం బాలానగర్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి, వెంకట్‌రెడ్డి ఉన్నారు. జడ్చర్లలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్, నాయకులు మినాజ్, ఖాజపాష, ఖయ్యూం పాల్గొన్నారు. మహమ్మదాబాద్, గండేడ్ మండలాల్లో పార్టీ అధ్యక్షులు కేఎం నారాయణ, నర్సింహరావు, నాయకులు రాములు, జితేందర్‌రెడ్డి, ఫుల్లారెడ్డి, విష్ణువర్ధరెడ్డి తదితరులు పాల్గొన్నారు. మిడ్జిల్‌లో మండల అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి సంపత్, మల్లిఖార్జున్‌రెడ్డి, గౌస్, నర్సింహ పాల్గొన్నారు. నవాబుపేటలో జిల్లా ప్రధాన కార్యదర్శి బంగ్లా రవి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు రాజేష్, రమేష్‌గౌడ్, శ్రీహరి, శ్రీను, మణి పాల్గొన్నారు. మన్యంకొండ చౌరస్తాలో మండల అధ్యక్షుడు మల్లు నర్సింహారెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రవీందర్, రామచంద్రయ్య, ఆంజనేయులు, వెంకట్రాములు తదితరులు సంబరాలు నిర్వహించారు. కోయిల్‌కొండలో పేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుంభం శివకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, మిఠాయిలు తినిపించుకున్నారు. భూత్పూర్‌లో డీసీసీ జిల్లా అధ్యక్షుడు జి.మధుసుదన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు సాధిక్, సంజీవరెడ్డి, కెసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎర్రశేఖర్

అక్రమ ఇంటి నిర్మాణాలు తొలగించాలి

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: స్థానిక లక్ష్మీనగర్‌లోని ఎస్సీ కార్పొరేషన్‌కు చెందిన సర్వే నం.247, 250లో కొందరు వ్యక్తులు అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారని జిల్లా దళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు తొలగించాలంటూ శనివారం అక్కడ నిరసన దీక్ష చేపట్టారు. ఈ మేరకు జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.పాండు అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. బాధ్యులపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కావలి కృష్ణయ్య, సంఘం నాయకులు పాల్గొన్నారు. కాగా సర్వే నం.247, 250లో ఇటీవల ఓ వ్యక్తి సుమారు 200 గజాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టారని కావలి కృష్ణయ్య ఈనెల 12న కలెక్టర్ జి.రవినాయక్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం ఎస్సీ అభివృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ వి.పాండు పనులను నిలిపివేయించారు. ఈ మేరకు ఆక్రమణదారులపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కుళ్లిన మృతదేహం లభ్యం

మహబూబ్‌నగర్ క్రైం: గుర్తించలేని విధంగా కుళ్లిన ఓ పురుషుడి మృతదేహం లభ్యం అయ్యింది. రైల్వే ఎస్‌ఐ అక్బర్ కథనం ప్రకారం.. దివిటిపల్లి సబ్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి(40) మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో లభించింది. అయితే దాదాపు పది రోజుల కిందట రైలు ఢీకొట్టడం వల్ల సదరు వ్యక్తి మృతి చెంది ఉంటాడని, అతని శరీరంపై రైలు ఢీకొట్టినట్లు గాయాలు ఉన్నాయని ఎస్‌ఐ తెలిపారు. మృతుడి చెయ్యిపై అజేయుడు అనే పచ్చబొట్టు ఉందని, సంబంధించిన వ్యక్తులు ఎవరైనా ఉంటే రైల్వే పోలీసులను సంప్రదించాలని తెలిపారు. ఈ మేరకు మృతదేహాన్ని జిల్లా జనరల్ ఆస్పత్రి పోస్టుమార్టం విభాగానికి తరలించి, ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నన్నామన్నారు.

ఏర్పాట్లు పూర్తి

నవాబుపేట: సీఎం కప్‌కు పోటీలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎంపీపీ అనంతయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ బద్రునాయక్ తెలిపారు. శనివారం మండల కార్యాలయాల సముదాయం ఎదుట మైదానం సిద్ధం చేశారు. సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, సూపరింటెండెంట్ శ్రీనివాసులు సర్పంచ్ గోపాల్‌గౌడ్ ఉన్నారు.